

**మీ వెంటే గులాబీసైన్యం.. :** నేరడిగొండ: వడూర్‌లో పూలమాల వేసి స్వాగతం పలుకుతున్న పార్టీ శ్రేణులు



**మనదే మ్యానిఫెస్టో..:** నిర్మల్ అర్బన్: బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కర పత్రాలను పంచుతున్న నిర్మల్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి



**కారు గుర్తుకే ఓటెయ్యాలె..:** బేల మండలంలోని సోన్‌కాస్ గ్రామంలో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్న



**దండూ కదిలింది.. :** కడెం: జాన్సన్ నాయక్‌కు స్వాగతం పలుకుతున్న ప్రజలు



**ఇదిగో గులాబీ కారు:** ఎదులాపురం: కారుకు ఓటెయ్యాలని అభ్యర్థిస్తున్న మహిళా విభాగం పట్టణాధ్యక్షురాలు స్వరూపారాణి



**వడ్లెత్తి.. ఓటడిగి..:** సోన్: గన్ని బ్యాగుల్లో వడ్లను నింపుతున్న బీఆర్ఎస్ అధికార ప్రతినిధి అమరవేణి నర్సాగౌడ్

# గులాబీ సైన్యం.. గెలుపే ధ్యేయం

## నియోజకవర్గాల్లో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

- సభలు, సమావేశాలు, రోడ్‌షోలతో అభ్యర్థులు బిజీ
- అడుగడుగునా ప్రజల బ్రహ్మరథం
- పదేళ్ల ప్రగతి, మ్యానిఫెస్టో గురించి వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్న శ్రేణులు

**నియోజకవర్గాల్లో** బీఆర్ఎస్ ప్రచారం హోరెత్తుతున్నది. గులాబీ సైన్యం గెలుపే ధ్యేయంగా పల్లెపల్లెనా పర్యటిస్తున్నది. ఇంటింటికీ వెళ్లి పదేళ్లలో ప్రభుత్వం సాధించిన ప్రగతి, మ్యానిఫెస్టో గురించి వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నది. ఇక ఎమ్మెల్యే అభ్యర్థులు సభలు, సమావేశాలు, రోడ్‌షోలు నిర్వహిస్తుండగా, ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తున్నది. మంగళవారం నిర్మల్ పట్టణంలోని పలు కాలనీల్లో నిర్మల్ నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, లోకేశ్వరం మండలంలోని పలు గ్రామాల్లో ముథోల్ నియోజకవర్గ అభ్యర్థి జీ విఠల్ రెడ్డి, కడెం మండలంలో ఖానాపూర్ అభ్యర్థి జాన్సన్ నాయక్, దస్తురాబాద్ మండలంలో ఎమ్మెల్సీ దండె విఠల్, ఐడీసీ చైర్మన్ సముద్రాల వేణుగోపాలాచారి పాల్గొన్నారు. ఇక ఆదిలాబాద్ జిల్లాలో బేల, జైనథ్ మండలాల్లో నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి జోగు రామన్న, నేరడిగొండ మండలంలో బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి అనిల్ జాదవ్ ప్రచారంలో పాల్గొన్నారు.



**జై బీఆర్ఎస్.. జైజై కేసీఆర్:** దస్తురాబాద్: రేవోజీపేటలో ప్రచారంలో నినాదాలు చేస్తున్న ఎమ్మెల్సీ దండే విఠల్, సీనియర్ నాయకుడు సముద్రాల వేణుగోపాలాచారి



**జై బీఆర్ఎస్:** లోకేశ్వరం: ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకురాలు రమాదేవి



**కారు గుర్తుకే ఓటెయ్యాలె:** ఉట్నూర్ రూరల్: వేణునగర్‌లో ప్రచారం నిర్వస్తున్న డీసీసీబీ డైరెక్టర్, సీనియర్ నాయకుడు మర్సుకోల తిరుపతి, నాయకులు



**మేమూ కేసీఆర్ వెంటే..:** భైంసా టౌన్: బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను చూపుతున్న వృద్ధాప్య పింఛన్ లబ్ధిదారులు